LVPEI
So that all may see

# వార్తలు @
## ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

జూలై 2019

## కార్యక్రమాలు, అతిథులు & వార్తలు

### సాధించిన ముఖ్య మైలురాళ్ళు

**ఎల్విపిఇఐ తన 32వ వార్షికోత్సవాన్ని** జూన్ 1వ తేదీన జరుపుకున్నది. ఈ సందర్భంగా సిబ్బందికి నెలరోజులపాటు నిర్వహించిన కార్యక్రమాలు ఆరోజు జరిగిన సాంస్కృతిక కార్యక్రమంతో ముగిసాయి.

**28.65** మిలియన్ల జనాభాను చేరిక








ఎల్విపిఇఐలోని రామాయమ్మ అంతర్జాతీయ నేత్రనిధి తన 30వ వార్షికోత్సవాన్ని జూన్ 27వ తేదీన జరుపుకున్నది. ఈ మైలురాయిని సాధించిన నేత్రనిధి బృందాన్ని సత్కరించడం వేడుకలలో ఒక భాగం.

**78,664** కార్నియాల సేకరణ

**41,731** కార్నియాల పంపిణీ



ఎల్విపిఇఐ ఇన్స్టిట్యూట్ ఫర్ విజన్ రీహాబిలిటేషన్ 27వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని జూన్ 4వ తేదీన ఎల్విపిఇఐ హైదరాబాద్ ప్రాంగణంలో ఒక వినూత్నమైన స్పర్శ చిత్రాల ప్రదర్శన నిర్వహించబడింది. ఈ ప్రదర్శనలో దృష్టిలోపమున్న అత్యంత ప్రతిభావంతులైన 16మంది కళాకారుల చిత్రాలు ఉన్నాయి. స్పర్శ చిత్రాలను చేయడంలో దృష్టిలోపమున్న కళాకారులకు శిక్షణనివ్వడానికి మే నెలలో నిర్వహించబడిన వర్క్‌షాపులకు ముగింపు ఈ ప్రదర్శన.

**0.18** మిలియన్ల ప్రజలకు పునరావాసం





తెలంగాణా ఆదిలాబాద్‌లోని శేషన్న చెన్నావర్ ఐ సెంటర్‌లో ఇప్పుడు జనరల్ అనెస్థీషియా ఇచ్చి శస్త్రచికిత్సలు చేయవచ్చు. ఈ సదుపాయాలున్న ఎల్విపిఇఐ ద్వితీయ శ్రేణి కేంద్రాలలో ఇది రెండవది. ఇటీవల కేంద్రంలో ఉచితంగా పిల్లల మెల్లకన్ను శస్త్రచికిత్సలు రెండు చేసారు.



సింక్రోనీ ఫైనాన్షియల్ తమ 'ఆల్ ఫర్ ఐస్' కార్యక్రమంలో భాగంగా ఎల్విపిఇఐ విజయవాడ ప్రాంగణానికి ఒక సంచార వాహనాన్ని విరాళంగా ఇచ్చారు. దీనిని ఆ సంస్థ ఈవీపి మరియు చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శ్రీ కర్ట్ గ్రాస్‌హెయిం అందజేసారు. సంస్థ కార్నియా సేకరణ ప్రక్రియను ఈ మద్దతు మరింత బలోపేతం చేస్తుంది.




## పరిశోధనలో ప్రశంసలు

డా సావిత్రి శర్మ: 2019-20 సంవత్సరానికి ఆక్యులర్ మైక్రోబయాలజీ అండ్ ఇమ్యునాలజీ బృందం (ఓఎంఐజి)కు అధ్యక్షురాలిగా ఎంపికయ్యారు.

డా సుభద్రా జలాలీ: చండీగఢ్‌లోని పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ నిర్వహించిన రెండవ పూర్వవిద్యార్థి సమావేశంలో ఆహ్వానిత ప్రసంగకర్త.

4వ ఇండియన్ రెటినోపతి ఆఫ్ ప్రీమెచ్యూరిటీ (ఐఆర్వోపీ) సొసైటీ సమావేశంలో:

డా తాపస్ రంజన్ పధి:

(1) ఓరల్ పేపర్ ప్రెజెంటేషన్‌లో ఉత్తమ పేపర్ పురస్కారం;
(2) క్లిష్టమైన కేసులు లేదా విడియోలలో ఉత్తమ పేపర్ పురస్కారం;
(3) ఆహ్వానిత ఉపన్యాసాన్ని వెలువరించారు; (4) సెషన్ మోడరేటర్.

డా సుభద్రా జలాలీ:

(1) మెంటార్ ఫాకల్టీ; (2) 'ఇమేజింగ్ ఇన్ ఆర్వోపీ' సెషన్ అధ్యక్షులు;
(3) ఆహ్వానిత ప్రసంగకర్త.




## సమావేశాలు, సదస్సులు & నిరంతర వైద్య విద్య (సిఎంఈ)



వ్యవస్థలోని 20మంది ఫెల్లోలకు ఎల్విపిఇఐ విశాఖపట్టణంలో నిర్వహించిన '17వ ఎగ్జిట్ కాంపిటెన్సీ ఆన్ గ్లకోమా'లోని ముఖ్యాంశాలు డిస్క్ మూల్యాంకనం, దృష్టి క్షేత్రాలు మరియు ఇమేజింగ్‌పై ఇంటరాక్టివ్ సెషన్, మరియు సెషన్ పూర్వ మరియు తరువాత క్విజ్ రౌండ్లు.



'ఆల్ యూ వాంట్ టు నో అబౌట్ ఆర్వోపీ' అంశంపై ఒక మూడురోజుల ఆర్వోపీ సర్జికల్ వర్క్‌షాప్ ఎల్విపిఇఐ హైదరాబాద్‌లో నిర్వహించబడింది. ఇందులో పాల్గొన్న 33మందిలో పీడియాట్రిక్ రెటినల్ ఆప్తల్మాలజీ సర్జన్లు, ఫెల్లో డాక్టర్లు, నర్సులు, ఆప్టోమెట్రిస్టులు, అనెస్థటిస్టులు మరియు నియోనేటాలజిస్టులున్నారు. వర్క్‌షాపుకు మద్దతును లండన్‌లోని క్వీన్ ఎలిజబెత్ డైమండ్ జూబిలీ ట్రస్ట్ ఇవ్వగా, సింగపూర్‌లోని నేషనల్ యూనివర్సిటీ హాస్పిటల్‌కు చెందిన డా లింగం గోపాల్ మరియు న్యూఢిల్లీ ఎయిమ్స్‌లోని ఆర్ పి సెంటర్‌కు చెందిన డా పారిజాత్ చంద్ర సలహాదారులుగా ఉన్నారు.

## వార్షికోత్సవాలు

### దృష్టి కేంద్రాలు

వెంకటలక్ష్మి ఐ సెంటర్, ప్రకాశం, ఆంధ్రప్రదేశ్ – 17వ వార్షికోత్సవం

శేషన్న చెన్నావర్ ఐ సెంటర్, ఆదిలాబాద్, తెలంగాణా – 14వ వార్షికోత్సవం

జైనాథ్, ఆదిలాబాద్, తెలంగాణా – 12వ వార్షికోత్సవం

పెద్ద కొత్తపల్లి, నాగర్‌కర్నూల్, తెలంగాణా – 7వ వార్షికోత్సవం

కొల్లూరు, నాగారం మరియు కర్లపాలెం, ఆంధ్రప్రదేశ్ – 4వ వార్షికోత్సవం

కలువోయ, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ – 2వ వార్షికోత్సవం

సిరుగుప్ప, బళ్ళారి, కర్ణాటక – 2వ వార్షికోత్సవం

యనమలకుదురు, కృష్ణా, ఆంధ్రప్రదేశ్ – 1వ వార్షికోత్సవం

కొండాపూర్, హైదరాబాద్, తెలంగాణా – 1వ వార్షికోత్సవం


**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ**

కల్లం అంజిరెడ్డి ప్రాంగణం, హైదరాబాద్
టెలిఫోన్ : 91 40 39892020
సిటి సెంటర్: 91 40 39171600/39171601
ఈ-మెయిల్ : info.hyd@lvpei.org

శ్రీ మిథు తుల్సి ఛాన్రాయ్ ప్రాంగణం
పాటియా, భుబనేశ్వర్
టెలిఫోన్: 91 674 3989202
ఈ-మెయిల్: info.bbsr@lvpei.org

జి ఎం ఆర్ వరలక్ష్మి ప్రాంగణం, విశాఖపట్నం
టెలిఫోన్: 91 891 3984555
ఈ-మెయిల్: info.vizag@lvpei.org

కోడే వెంకటాద్రి చౌదరి ప్రాంగణం
తాడిగడప, విజయవాడ
టెలిఫోన్: 91 866 3062020
ఈ-మెయిల్: KVC-appointment@lvpei.org